# Telephone conversation between External Affairs Minister, Dr. S. Jaishankar and the U.S. Secretary of State Antony J. Blinken

January 29, 2021

---

## విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ మరియు యూ.ఎస్. విదేశాంగ మంత్రి ఆంటోనీ జె. బ్లింకెన్ మధ్య టెలిఫోన్ సంభాషణ

జనవరి 29, 2021

విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ నేడు యూ.ఎస్. విదేశాంగ మంత్రి ఆంటోనీ జె. బ్లింకెన్‌తో టెలిఫోన్‌లో సంభాషించారు. విదేశాంగ మంత్రిగా బ్లింకెన్ నియమితులు కావడం పట్ల ఆయనను ఈఏఎం హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే తన కొత్త బాధ్యతల్లో సంపూర్ణంగా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఇరు దేశాల మధ్యనున్న బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత స్థిరీకరించడం అలాగే విస్తరించడానికి ఈఏఎం మరియు విదేశాంగ మంత్రి బ్లింకెన్ తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. పటిష్టమైన రక్షణ మరియు భద్రత సంబంధాలు, వృద్ధి చెందుతున్న ఆర్థిక కార్యకలాపాలు, ఉత్పాదకతతో కూడిన ఆరోగ్య సంరక్షణ సహకారాలు అలాగే బలమైన ప్రజా సంబంధాలు అనేవి తమ మధ్య బంధానికి మూల స్తంభాలుగా ఉన్నాయని వారు కొనియాడారు.

కోవిడ్ తదనంతర ప్రపంచంలో నెలకొన్న సవాళ్లను గుర్తిస్తూ, సురక్షితమైన మరియు అందుబాటు ధరల్లో వ్యాక్సిన్ సరఫరా సహా ప్రపంచ సమస్యల పరిష్కారంలో కలిసికట్టుగా పనిచేసేందుకు వారు అంగీకారం తెలిపారు. శాంతి మరియు భద్రత, మరీ ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతం విషయంలో తమ నిబద్ధతను కూడా వారు పునరుద్ఘాటించారు.

సన్నిహితంగా కలిసి మెలగాలని ఇరువురు మంత్రులు ఎదురుచూస్తున్నారు.

**న్యూఢిల్లీ**
**జనవరి 29, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.